**ధనవంతురాలయ్యే అవకాశం ఒకవైపూ తల్లిలేని కుర్రాడికి తల్లి అయ్యే అవకాశం మరోవైపూ ఆహ్వానిస్తే.... స్త్రీ దేన్ని స్వీకరిస్తుంది ?**

పగలంతా స్కూలులో పనిచేసి అలసిపోయి యింటికివచ్చి పడక కుర్చీలో బద్ధకంగా వాలింది శాంతి.

తెరిచిన కిటికిలోంచి పసుపురంగు తిరిగి ఆకులు రాలిపోతున్న వేప చెట్టుమీద అటూ యిటూ పరిగెడుతున్న ఉడుతలు బుడుతలాగా గంతులేస్తూ కనబడుతున్నాయి. దూరంగా దిగంచలాన పర్వతపంక్తులలో అస్తమించ బోతున్న సూర్యబింబం లోకంవైపు యింకోసారి చూడాలని ముఖం వెనక్కి తిప్పినట్లుగా కనబడుతోంది.

వాకిట్లో హారనుమోత. కారు ఆగింది ప్రోగ్రాం సంగతి మరిచిపోయారా ?" లోపలికి వస్తూనే "ఇంకా రెడీ కాలేదా ? అన్నాడు మోహన్.



# శాంతిరేఖ

అమరేంద్ర

"రండి రండి. రెండు నిమిషాల్లో వచ్చేస్తాను. కూచోండి" అని కుర్చీ చూపించి టీ పట్టుకు రావటానికి లోపలికి వెళ్ళింది.

శాంతి వుంటున్న ఇల్లు చాలా చిన్నది. మూడే గదులు. కాని వున్నంతవరకూ చాలా శుభ్రంగా వుంది. గోడమీద ఒకటే ఫొటో వుంది. ఆ చిత్రం వంక చూస్తూ కూచున్నాడు మోహన్. ఆకరాంత విశాలములైన అర్ధనిమీలిత నేత్రాలు. ప్రశాంత మందహాసం. విశాల ఫాలభాగం అశాంతితో అల్లాడే లోకానికి మౌనంగా మధుర సందేశం అందిస్తున్నటుంది గౌతమ బుద్ధుని చిత్రం. ఆ ఇంట ఒంటరిగా వుంటున్న శాంతికి ఈ చిత్రమొక్కటే తోడుగా అండగా నిలిచినట్లనిపిస్తోంది.

"టీ తీసుకుంటూ వుండండి. నేను తయారై వచ్చేస్తాను" అని శాంతి కప్పు అతని చేతికి అందించి లోపలి గదిలోకి వెళ్ళింది. అతనితో తను వెళ్ళక తప్పదా ? వెళితే తప్పేముంది ? తనని ఒక మనిషిగా గుర్తిస్తున్న వాడు ఇతనొక్కడే. అతను మంచి మనిషికాడనీ, అతనితో పరిచయం పెంచుకోటం ఎప్పటికైనా ప్రమాదానికి దారి తీయవచ్చుననీ సాటి ఉపాధ్యాయిని శారద చేసిన హెచ్చరిక గుర్తువచ్చింది. అయినా మోహన్ తన పట్ల ఎంతో గౌరవంగా మర్యాదగా ప్రవర్తిస్తున్నాడు. అతని అంతస్తుకీ తన స్థాయికీ ఎంతో అంతరం వున్నమాట నిజమే. రెండు పొగాకు కంపెనీలు, రెండు సినిమా హాల్సు, నాలుగు మేడలు. తను పేదరికంలో పుట్టి పెరిగిన పంతులమ్మ. ఆ మధ్యనే పనిచేసే స్కూలులో తనను హెడ్‌మిస్ట్రెస్‌గా నియమించారు.

"త్వరగా బయలుదేరాలి. మనకోసం ఎదురుచూస్తూ వుంటారు" అని మోహన్ అవతలి గదిలోంచి తొంగిచూశాడు.

"వొస్తున్నా" అంటూ శాంతి ఇవతలికి వచ్చింది. అలంకారాలు అవసరంలేని అంగం నిరాడంబరమైన వేషంలోంచి కూడా మెరిసే శరీరచ్ఛాయ. శాంతిరాగానే మోహన్ లేచి నిలబడ్డాడు. కళ్ళు మిరుమిట్లు గొలుపుతూ మెరుపుతీగ తళుక్కుమన్నట్లనిపించింది.

కారు తలుపుతీసి నిలబడ్డాడు. శాంతి




తమ పిల్లల పౌష్టిక
ఆహారం గురించి తల్లులు బాధపడుతుంటారు
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...



"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్
ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి,
ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు
అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని
ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని నాకు తెలుసు.

**మీ పిల్లలకు మీరు కూడా
హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"**

Hx-6276 Tel-A





**మంచి
పుష్టికరమైనది**

"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక పానం.
పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా
దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి
నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మా కుటుంబ
సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు
ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను
సిఫారసు చేస్తున్నాను."



(హార్లిక్స్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్)




లో పలికి ఎక్కి కూచుంది. డ్రైవర్ లేక పోవటంచేత తను ముందు సీటులో కూచుని స్టార్టు చేయబోతుండగా "ఆంటీ, ఆంటీ!" అనే కేక వినబడింది.

"ఒక్క క్షణం ఆపండి" అంది శాంతి.

ఎనిమిదేళ్ళకుర్రాడుఎదురుగావచ్చాడు. వల్లరంగు నిక్కరూ, నీలంచారల చొక్కా, చెదరిన క్రాపూ.

"రామూ, నాతో వస్తావా వెళ్దాం" అని వెనకతలుపు తీసింది.

"నేను రాను ఆంటీ! నాన్నగారికి చెప్ప కుండా యెక్కడికీ వెళ్ళనివ్వరు. ఇదుగో, మా యింటిముందు పూసినయ్ తెల్ల గులాబీపూలు. మీకు యిద్దామని వచ్చాను" విచ్చిన తెల్ల గులాబీ పూలగుత్తి శాంతికి అందించి పక్కకి తప్పుకున్నాడు కుర్రాడు.

కారు బయలుదేరింది. 'ఎవరీఅబ్బాయి?' అన్నాడు మోహన్.

"రామూ. స్కూల్లో చదువుకుంటున్నాడు. పాపం తల్లిలేని పిల్లాడు" అంటూ ఆ గులాబులను ఆప్యాయంగా సిగలో తురుముకున్నది శాంతి.

మోహన్ ఇంకేమి అడగలేదు. తూనీగలాగా దూసుకుపోయిన కారు సినిమాహాలు ముందు ఆగింది. ఆనాడే కొత్త సినిమా విడుదల. మొదటి రోజు మొదటి ఆట శాంతి చూడాలనీ, తన పక్కనే కూచుని నౌకర్లు తెచ్చియిచ్చే కూల్‌డ్రింక్సు అందుకోవాలనీ, తన దర్జా, వైభవమూ ఆమెచూసి ఆనందించాలనీ అతని మనస్సులో ఎంతో ఉబలాటం.

అతని పక్కనే శాంతి కూచుంది. "నా గొంతు చెడిపోతుంది" అని తెప్పించిన డ్రింకు మర్యాదగా తిప్పిపంపింది. తను కొత్త సినిమాలో మునిగిపోయింది. మోహన్ హాలులో ఎన్నో పనులు చూసుకుంటూ మధ్య మధ్య కాస్సేపు కూచుని లేచి వెళ్తున్నాడు. ఆట ముగియగానే శాంతిని కారులో ఎక్కించి "ఏదైనా మంచి హోటలుకు పోయి భోజనంచేద్దాం" అన్నాడు మోహన్.

"ఇంకోసారి ఎప్పుడైనా వెళ్దాం. నన్ను ఇంటి దగ్గర దింపండి" అంది శాంతి.

"అల్లాగే మీ యిష్టం" అన్నాడు మోహన్.

కారు దిగుతూ "బై బై-మెనీ థాంక్స్" అంది శాంతి.

"థాంక్సు చెప్పుకోవల్సింది నేను. వస్తాను" అన్నాడు మోహన్ ఇంట్లోకి వెళ్తున్న శాంతినిరెప్పవాల్చకుండా చూస్తూ.

ఇంటి తలుపు వేసుకుంటూ, దూరమైపోతున్న కారు వంకచూస్తూ లోపలినించి వచ్చే నిట్టూర్పును దిగమింగుకున్నది. రామూ యిచ్చిన గులాబిపువ్వు సిగలోంచి జారి నేలమీద రాలింది.

* * *

ఆ రాత్రి ఎంతసేపటికీ నిద్ర పట్టలేదు. ఏ పుస్తకం తెరిచినా మనస్సు నిలవడంలేదు టక్‌టక్‌మనే గోడ గడియారం చప్పుడు గుండెలమీద సమ్మెట పోటు వేసున్నట్లుగా వుంది.

గతమంతా శాంతి కళ్ళముందు గిరగిర తిరుగుతోంది. సంసారభారం మోయలేక తండ్రి ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడు బతికివున్నాడో ఏమైపోయాడో ఎవరికీ తెలియదు ఈనాటి వరకూ.

అష్టకష్టాలుపడి కుటుంబం నడివీధిలో పడకుండా పరువు కోసం బరువంతా న వేసుకుని తల్లి మంచం పట్టింది అప్పటికే శాంతి బి. ఇడి. పూర్తి చేసున్నది. చెలినీ తమ్ముడినీ శాంతికి అప్పగించి తల్లి కన్ను మూసింది. శాంతి ఉద్యోగంలో చేరింది. తనను గురించి ఆలోచించుకోటం మానేసింది. చెల్లెలినీ తమ్ముడినీ పైకి తీసుకురావటమే తన ధ్యేయంగా గ్రహించింది. మేనమామ కొడుకు పెళ్ళిచేసుకుంటానని వస్తే తిరస్కరించింది. జీవితంలోని మధురానుభూతులన్నిటినీ దూరంగా తరిమివేసింది. చెల్లెలు ఎమ్. ఎస్. సి. పూర్తిచేసి ఉద్యోగంలో చేరకుండా ఒక క్లాస్‌మేట్‌తో రహస్యంగా వివాహం చేసుకుని తనతో మాటమాత్రమైనా చెప్పకుండా విదేశాలకు వెళ్ళిపోయింది. తమ్ముడిని పైకి తీసుకువచ్చే భారం శాంతి ఒక్కతే భరించింది. డాక్టరు పరీక్ష పూర్తికాగానే తనకు వాడు ఎంతో ఆసరాగా వుంటాడని ఆశపడింది కాని ఒక ధనవంతుల అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుని బంగారు పంజరంలో చిలుక అయిపోయాడు తనను ఇంతవాణ్ని చేసిన అక్కను మరిచిపోయాడు.

అంతా దూరమైపోయారు. పొలం అంతా హరించి పోయింది. ఆ మూడు గదుల పాత ఇల్లు మాత్రం మిగిలింది. శాంతి ఒంటరిగా ఎడారిలో సాగే ఒంటె మాదిరిగా బరువుగా బతుకుబాటలో అడుగులు వేస్తోంది. అందరికీ రెక్కలు వచ్చి ఎగిరిపోయారు. తను ఏకాకి.

ఒకనాడు తమ స్కూలు వార్షికోత్స

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

వానికి అధ్యక్షుడుగా వచ్చాడు మోహన్. ఆ వూళ్లో ఎన్నో సంస్థలతో అతనికి సంబంధం వుంది. ఆ వార్షికోత్సవం చాలా బాగా జరిపించింది తను. వేదిక మీది నుంచే స్కూలుకు పదివేల రూపాయల విరాళం ప్రకటించాడు మోహన్.

అప్పటినుంచీ ప్రారంభమయింది పరిచయం అతను చాలా దుర్మార్గుడనీ వ్యసనాలకు బానిసఅనీ అతనితో చనువుగా మెలగటం మంచిదికాదనీ చాలామంది సలహా చెప్పారు. కాని అతను తనని యెంతో గౌరవంగా మర్యాదగా చూస్తున్నాడు. ఒక్కనాడు కూడా అతని ప్రవరనలో తొట్రుబాటు కనబడలేదు. అతని సిరిసంపదలను చూసుకున్న మిడిసిపాటు యెన్నడూ నడవడిలో తొంగిచూడలేదు

అయినప్పటికీ యిదంతా ఒక ముసుగు కావచ్చు తనని ఆకర్షించటానికి యిది ఒక నాటకం కావచ్చు. ముందు ముందు అతని అసలురంగు బెటపడుతుందేమో! ఈ పరిచయం యిల్లాగే కొనసాగిసే యెటువంటి పర్యవసానానికి దారితీస్తుందో మరి.

కాని తానుగా ఈ అనుబంధం తెంచివేయలేదు. మోహన్ అంతస్తుల మెడలు, ఎయిర్ కండిషన్ చేసిన గదులూ, టెలివిజన్ సెట్లూ, విలువైన కారూ తనని ప్రలోభపెట్టి చివరికి గోతిలో పడవేసయ్యేమోనని భయం లేకపోలేదు ఒక వంక. తనని ఒక విలాసవస్తువుగా చులకనగా చూస్తాడేమోనని అనుమానం.


భయాలను పారద్రోలే ఆశ మరొక వంక. పాడుపడిన బావిలో అట్టడుగున అణగారి అలమటిసున్న శర్మిష్ఠ తను. తనను కాపాడడానికి స్నేహహస్తం అందిసున్న మోహన్ మీద అనుమానాలు పెంచుకోటం అవివేకం కాదా అనిపిస్తుంది. తను ఎల్లకాలం అలాగే మూగవీణగా మూలపడి వుండాలా?

అంతా వెళ్ళిపోయాక శాంతి జీవితం శూన్యమందిరంలాగా బావురుమంటున్నది. భరించలేని ఒంటరితనం కొండంత బరువుతో గుండెలని అణచివేసినప్పుడు శాంతి స్కూలులో పిల్లల ఆటపాటల్లో మునిగిపోయి బాధను మరిచిపోతూ వుంటుంది. మూడు పదులు దాటినప్పటికీ పిల్లలమధ్య వున్నప్పుడు తను కూడా అయిదారేళ్ళ పాప అయిపోతుంది. వాళ్ళ అమాయకపు నవ్వు మొగాలు చూసి మురిసిపోతుంది. కళ్ళు భగ్గున మండుతున్నాయి నిద్ర పట్టటంలేదు. విసనకర్రతో విసురుకుంటూ కిటికీలోంచి నీలాల నింగిలో మిలమిల


శుభ వార్త

ఇప్పుడు లైసెన్సు అవసరంలేదు.

**నేషనల్ 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రూ. 15/- లకే**




రూ. 250/-ల విలువగల అధునాతనమైన ప్రపంచ ట్రాన్సిస్టర్ జపాన్ మోడల్ రూ. 165/- అవుతుంది. కాని మీకు రూ. 15/-లకే యివ్వబడుతుంది. ఇంగ్లీషులో ఆర్డరు చేయండి. అడ్వాన్సు అవసరంలేదు.

**FIJI ELECTRONICS (BT-19) C-57, Nirmalpuri, Delhi-24.**



"బాలజ్యోతి" చదివి ఆనందించండి!






SPRINGFIELD AGENCIES (Regd.)
E-32 FATEH NAGAR NEW DELHI 110018

ఆర్డరు ఫారం — ఈరోజే పోస్టు చేయండి

**The Manager** AJP-5
**Springfield Agencies (Regd.), New Delhi-110018**

*Dear Sir,*
*Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20/- per month instalment alongwith all the documents for possession. As per your instalment system, I agree to pay the instalments regularly.*

NAME.......................... AGE.....YEARS
ADDRESS..........................
PO ............ PIN ☐☐☐☐☐☐ DIST.............
OCCUPATION............ SIGN.............

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER

## మల్లెపందిరి

### పరిణామ భేదం

సచ్ఛిష్య పరిదత్తమైన విద్య శోభిస్తుంది. గుణవంతుడికి కన్యనిస్తే, వధూవరులేకాక అటు బంధువులు ఇటు బంధువులూ, లోకులూ కూడా సంతోషపడతారు. అలా కానప్పుడు విపరీత పరిణామాలు సంభవిస్తాయి.

గుణాయన్తే దోషాః సుజనవదనే దుర్జనముఖే
గుణా దోషాయన్తే కిమితి జగతాం విస్మయపదమ్
యథా జీమూతోఽయం లవణజలధేర్వారి మధురం
ఫణీ పీత్వా క్షీరం వమతి గరలం దుస్సహతరమ్॥

(శార్ఙ్గధరుడు)

మంచివాడు చెడునుకూడా మంచిగా పరిణమింపజేసాడు. చెడ్డవాడుమాత్రం మంచినికూడా చెడ్డగానే పరిణమింప జేస్తాడు. అలాటి విపరీతాలు జగత్తుకు ఆశ్చర్య కారణమవుతాయి. చూడండి- మేఘం ఉప్పునీటిని తాగి మంచినీటిని ఇస్తుంది. పాము మాత్రం పాలు తాగి విషాన్నే ఇస్తుంది!

—సౌభరి

మెరుస్తున్న నెలవంకను చూసింది. ఆ జాబిల్లి అగాధ నీలాకాశంలో తేలిపోతున్న పూలనావ. అందులో చిన్నారి రామూ కూచున్నాడు. తనని కూడా అందులోకి రమ్మని చెయ్యి అందిస్తున్నాడు. ఆ నావ ఏ తీరానికి తేలిపోతుందో.

తెల్లవారేసరికి తలుపు తట్టిన చప్పుడు. తొందరగా వెళ్ళి తలుపు తీసేసరికి ఎదురుగా రామూ, వాడి వెంట ఇంకొకాయనా.

"ఇవాళ నా బర్త్‌డే ఆంటీ! స్వీట్సు తీసుకోండి" అని చాకులెట్లు అందించాడు రాము. శాంతి వాటిని ఆప్యాయంగా అందుకుంటూ "మెనీ మెనీ హేపీ రిటన్స్!" అని పిల్లాడి తలని చేతితో నిమిరింది.

"నేను రామూ తండ్రిని. సాయంకాలం మా యింట్లో చిన్న పార్టీ ఏర్పాటు చేస్తున్నాం. మీరు తప్పకుండా రావాలి."

"తప్పకుండా రావాలి ఆంటీ!"

"ఇవాళేనా? వస్తాను. తప్పకుండా" అంది శాంతి. రామూ ముఖం సంతోషంతో తళుక్కుమంది.

రామూ తండ్రి శాంతిని దగ్గరగా చూడటం ఇదే మొదటి సారి. ఆమె రూపం అతని మూగవోయిన హృదయ వీణను ఏదో విచిత్ర స్పర్శతో మేలు కొలిపింది. చీకటిలో నిద్రపోతున్న మానస మందిరంలో ఏదో జ్యోతి తళుక్కుమన్నది.

"వెళ్ళొస్తానండి- మీరు తప్పకుండా రావాలి" అన్నాడు రామూ తండ్రి శర్మ. ఆయన ఆ వూళ్ళోనే కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. నాలుగు సంవత్సరాల కిందట కలరావచ్చి భార్య ఆకస్మికంగా చనిపోయింది. అప్పటినుంచీ తల్లీ తండ్రీ తానే. రాముని అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నాడు. వాడే ఆయన ప్రపంచం.

* * *

రామూ పుట్టినరోజు పండగ నిరాడంబరంగా జరిగింది. స్కూలులో పిల్లలందరూ వచ్చి వేడుకలో పాల్గొన్నారు. రంగు కాగితాల తోరణాలతో రకరకాల బెలూన్లతో అలంకరించిన హాలు పిల్లల పాటలతో గంతులతో మారుమ్రోగింది. శర్మ కాలేజీలో పనిచేసే లెక్చరర్లు కొందరు వచ్చారు. రకరకాల ఆట వస్తువులూ బహుమానాలూ తెచ్చారు. స్కూలు టీచర్లువచ్చి రాముని దీవించి వెళ్ళారు.

అందరూ వెళ్ళాక శాంతి "రామూ! ఇదుగో చిన్న కానుక. దీనితో నువ్వు ప్రపంచాన్ని జయించాలి" అంటూ బంగారపు రంగుతో మెరుస్తున్న ఒక పెన్ చేతికి అందించి ఆప్యాయంగా తల నిమిరి రెండు చేతుల్లో కుర్రాణ్ని దగ్గరకు తీసుకుని గట్టిగా గుండెలకు హత్తుకున్నది.

ఎందుకో తెలియకుండానే రామూకు లోపలినుంచి ఆపుకోలేనంత దుఃఖం ఉప్పొంగి వచ్చింది. ఈ దృశ్యం చూస్తున్న శర్మ కళ్ళు చెమ్మగిలినయ్. "తప్పు రామూ! పండగనాడు కంట తడి పెట్టకూడదు. ఊరుకో బాబూ" అని శాంతి ఊరడించింది.

రామూ శాంతి చెయ్యి పుచ్చుకుని "ఒకసారి రండి ఆంటీ!" అంటూ లోపలికి గదిలోకి తీసుకు వెళ్ళాడు.

గదిలో గోడమీద నిలువెత్తు చిత్రం.

"ఆంటీ! అచ్చంగా మా అమ్మలా వున్నారు మీరు. నువ్వు చెప్పు డాడీ" అన్నాడు రామూ.

గది గడపలో నిలబడ్డ శర్మ నోటమాట రాక కళ్ళు జేబురుమాలుతో అద్దుకోడం శాంతి కంటపడింది.

ఫొటోలో వున్న స్త్రీ మూర్తి యెంతో ప్రసన్నంగా కనిపిస్తున్నది. విశాల నేత్రాలు. చిత్రకారుడి నైపుణ్యం మెరిపించే కనుబొమలూ, చంపక పుష్పం లాగ అమరిన ముక్కు, ప్రశాంత మందహాసం, విరిసే పెదవులు. తుమ్మెదలగుంపులాగా వున్న నొక్కులజుట్టు. ఆ చిత్రం చూస్తూ అల్లాగే నిలబడి పోయింది శాంతి. రామూ హృదయం అమ్మకోసం ఎంత బెంగపెట్టుకున్నదో ఆ క్షణంలో శాంతి గ్రహించగలిగింది.

"వెళ్ళొస్తాను రామూ!"

"మళ్ళీ ఎప్పుడొస్తారు ఆంటీ?"

"నువ్వు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తాను."

"అలాగైతే ఎప్పుడూ ఇక్కడ వుండమంటాను ఆంటీ!"

"పిచ్చి తండ్రీ! మళ్ళీ వస్తాగా." అంటూ బయలుదేరింది శాంతి.

"తప్పకుండా రండి" అన్నాడు శర్మ ధైర్యం తెచ్చుకుంటూ. రామూ మాటలు అతని మనస్సులో గిరగిర తిరుగుతున్నయ్. శాంతి వెళ్ళిపోతుంటే తన యింటిని కొన్ని నిమిషాలు మెరిపించిన కాంతిపుంజం కదిలిపోతున్నట్లు, మళ్ళీ తన యింట్లో అంధకారం అలుముకుంటున్నట్లు అనిపించింది.

* * *

మోహన్ కారు దిగుతూనే హడావిడిగా "ఇవాళ మీరు తప్పకుండా రావాలి. మా హాలులో శతదినోత్సవం చాలా వై

వంగా జరిపే ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రముఖ నటీనటులంతా వస్తున్నారు."

"ముందు కూర్చోండి. కాఫీ పట్టుకొస్తాను" అని శాంతి అతని మాటలకి అడ్డువేసింది.

"కూర్చునే తీరు బాటులేదు. తొందర పనులు చాలా వున్నాయ్. మీరు అసలు విషయం చెప్పనివ్వలేదు."

"ఏమిటి విశేషం?"

"ఇవాళ నటీనటులకు మీరు మొమెంటోలు ఇవ్వాలి. తరవాత మా అందరితో కలిసి విందులో పాల్గొనాలి."

"క్షమించండి. నేను రాలేను"

"ఎందుకని? తప్పకరావాలి. నా మాట కాదనరనే ఆశతో వచ్చాను.".

"రాలేనందుకు మన్నించాలి. రామూ ఆసుపత్రిలో వున్నాడు. రోడ్డుమీద గాలిపటం ఎగరేస్తూ కారుకింద పడ్డాడు. చెయ్యి విరిగింది-నేను ఆస్పత్రికి వెళ్ళాలి. రాత్రి అక్కడే పడుకోవాలి."

"మన ప్రోగ్రాం పూర్తి అయిన వెంటనే మిమ్మల్ని అక్కడకి తీసుకు వెళ్తాను."

"నన్ను మన్నించండి. నేను రాలేను."

"ఇవాళ నా స్నేహితులందరికీ మిమ్మల్ని పరిచయం చేద్దామనుకున్నాను. ఇన్నాళ్ళనుంచీ మీతో ఒకమాట చెబుదామనుకుంటూ సమయంకోసం ఎదురు చూస్తున్నాను."

"మీరుచెప్పదలుచుకున్న సంగతేమిటో నాకు తెలుసు."

"నేను చెప్పకుండానే వూహించారా?"

"నేను మొదటే గ్రహించాను."

"అయితే ఏమంటారు?"

శాంతి సమాధానంకోసం మోహన్ వొళ్ళంతా చెవులు చేసుకుని యెదురు చూస్తున్నాడు.

అంతస్తుల మేడలూ, ఎయిర్ కండిషన్డు గదులూ, ఖరీదైన మోటారుకారులూ దాస దాసీ జనాలూ, విలాస వైభవాలూ శాంతి కళ్ళముందు కోటి విద్యుల్లతల కాంతులతో జిగేలుమంటున్నాయి.

కాని తనలో అమ్మను చూసుకుంటున్న అమాయక వదనం బలమైన పాశం వేసి లాగుతున్నది.

కొన్ని క్షణాలసేపు శాంతి అంతరంగంలో సాగరమథనం సాగింది.

"నేను రామూకి తల్లిని కావాలని నిశ్చయించుకున్నాను."

"బాగా ఆలోచించుకున్నారా? ఇది తిరుగులేని నిర్ణయమా?"

"అవునండి." అని శాంతి మోహన్ ముఖం వంక చూసింది. భూకంపంలో కూలిపోయే మేడలూ, కూలిపోయి చరచరా దొర్లిపోయే శిఖరాలూ కనబడ్డాయి ఆతని ముఖమండలంలో.

"మిమ్మల్ని హాస్పిటల్ దగ్గర డ్రాప్ చేసి వెళ్తాను."

"ఆ శ్రమ మీకు కలిగించను అన్నం వండి కెరియర్ పట్టుకుని నిదానంగా వెళ్తాను."

"ఓ. కే. బై బై, గుడ్ లక్" అని చెయ్యి వూపుతూ కారు దగ్గరికి నడిచాడు మోహన్. ఇంత పిచ్చిమనిషేమిటి శాంతి? కష్టాలను కోరి వరించే మూర్ఖురాలు అనుకున్నాడు మోహన్.

ఇనుపసంకెల అని భయపడిన బంధం పట్టుదారంలాగా యిట్టే తెగిపోయింది.

"అమ్మయ్యా!" అని నిట్టూర్చింది శాంతి. రేగిన యెర్రటి ధూళిమేఘంలో మోహన్ కారు అదృశ్యమైపోయింది.


ఫ్లాస్కూ, కారియర్ పట్టుకుని ఆసుపత్రికి వెళ్ళేసరికి రామూ. జ్వర తీవ్రతలో పలవరిస్తున్నాడు. "ఇక్కడే వుండిపోండి ఆంటీ! వెళ్ళద్దు. వెళ్ళద్దు."

శాంతి రామూ నుదురుమీద చెయ్యివేసి "వెళ్ళను రామూ వెళ్ళను. నీతో వుండిపోవడానికే వచ్చాను" అనగానే మగతగా కనురెప్పలెత్తి చూస్తూ శాంతి చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు.

ఐస్ బాగ్ పట్టుకువచ్చి గడప దగ్గర నిలబడిన శర్మ అప్రయత్నంగా అన్నాడు "నిజంగానా?"

"నా నిర్ణయానికి తిరుగులేదు" అంది శాంతి ఏదో అనిర్వచనీయమైన కాంతితో మెరిసిపోతున్న వదనంతో.

ఆనందాశ్రువుల పొరలోంచి శాంతిని చూస్తున్న శర్మ కళ్ళకు ఆమె రూపం కదిలే అలలలో చెదిరిపోతున్న చంద్రబింబంలాగా గోచరించింది.




FOR A BRIGHT CAREER

Radio - TV - Audio 12 th Dec. morning
Refrigeration-Air Conditioning
Electrician / Wiremen.
19 th Dec. evening
Radio - TV - Tape Recorder
23 rd Jan evening

Suitable for Matriculates/non-matriculates. • Expert coaching by graduate engineers, • well equipped laboratories, • 70% of the time is alloted for practicals, • free library facilities and course material. • Make head- way through Datamatics way. Join now and improve your career opportunities.

HOSTEL ACCOMMODATION AVAILABLE

dc Datamatics corporation
Liberty Buildings, Bashirbagh, Hyderabad.